

మాఘమాసం వచ్చింది. పచ్చని తోరణాలు పెళ్ళి పందిళ్ళు రోజుల్నే మార్చేసి ఆనందంగా వుంటుంది. చెవులకు ఎప్పుడూ మంగళవాద్యాలే వినబడుతాయి. కళ్ళకు ఎప్పుడూ శుభకార్యాలే కనబడుతాయి. మంచి మాటలే తరచూ వింటూ వుంటాం. క్రొత్త పెళ్ళి కూతుళ్ళు, క్రొత్త పెళ్ళికుమార్లు. ఆ రోజుల్లో పెళ్ళివారు కాని ఇంటివారుండరు. ప్రతిఒక్కరికీ, వాళ్ళకో— వాళ్ళింట్లోనో, వారి బంధువులకో, స్నేహితులకో— ఎవరికో ఒకరికి ఎక్కడో అక్కడ పెళ్ళిళ్ళు జరుగుతూనే వుంటాయి. ఏదో మిషమీద ప్రతివారూ పెళ్ళి ప్రయాణాలు అవుతూనే వుంటారు. శుభలేఖలు పునిస్త్రీల ముఖాల్లా పిలుస్తూ వుంటాయి.

అందరూ ఆనందంగా గడిపే ఘడియలు, కన్యాదానంతో ఆ కన్యతాలుకు భవిష్యత్తును తల్లిదండ్రులు ధారపోసే రోజులు. అమూల్యమైనవి, విడువలేనివి. అతిరూపము, అపురూపము అయినవి. ఒక కన్యను, ఒకరి సుఖంకోసం, ఒకరి జీవితంకోసం ఒకరి ఆనందంకోసం, ఒకరి ఉపయోగంకోసం, సర్వాధికారాలతోనూ సదా దానంచేసే శుభదినాలు — ఆశకు ఆధారం. భగవంతునికి ఆలయం, అలాగే ఒకరి కొకరు అవసరం.

వత్సరాలు గడిచిపోతున్నాయి. శుభముహూర్తాలను గుర్తికొన్న మాసాలు వస్తున్నాయి. ఎప్పటికప్పుడు అప్పటిలాగే వివాహాలు జరుగుతున్నాయి. యువతులకు, యువకులకు పెళ్ళిళ్ళు జరుగుతూ వుంటాయి.ఆనందం ఎరిగి ఎరిగి అనుభవించమంది.ఎప్పటికప్పుడే క్రొత్తగా, సరిక్రొత్తగా అన్పిస్తుంది. వస్తుంది. ఆ అదృష్టాన్ని వరించినవాళ్ళు, జగన్మోహిని విజహస్తంతో పోసిన అమృతాన్ని తాగినవాళ్ళు. అమృతం నోటివరకూ వచ్చి దేవదానవుల దొమ్ములాటలో క్రిందబడి—నేల కింకిపోయి నేడిపోయిన దురదృష్టవంతులకు యిటువంటి శుభక్షణాలు లభించినా అదృష్టం నిలబడదు. వారు పాపాత్ములు.

తన యిరవైఅయిదేళ్ళ జీవితంలోనూ— చంద్రం ఇద్దరి పూర్తిజీవితాలను చూసేడు. అనుభవించేడు. అదృష్టాన్ని వరించి దురదృష్టవంతుడైనాడు. ఇద్దరు భార్యలు. అయినా, ఇంటో ఎప్పుడూ పోరులేదు. వారు ఒకరితో ఒకరు ఎగదమాడుకోరు. ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకోరు. ఎంతో అన్యోన్యంగాను, నిశ్చలంగాను, శాంతంగాను వుంటారు. ఆ మౌనమే చంద్రన్ని మనసిలోకంలోంచి సేరవేసింది. ఇలా భార్యలిద్దరూ ఎదురుగుండా కనబడతారు. కనక—రెండు పక్కల తల్లాగ— రెండు బహుమతుల్లాగ— రెండు చిత్రాల లాగ—రెండు ప్రబంధాలలాగ, రెండు అంకాలలాగ—అమూల్యకంగా, ఏమిటేమిటో చెబుతూ ఏదో చూస్తూ, అడుగుతూ, గోడకు వ్రేళ్ళాడుతూ వుంటారు. తను యింట్లో వుంటే కుడిప్రక్క ఒక జీవితం, ఎడమప్రక్క పరలోక జీవితం. ఆ మధ్యలో తనొక జీవచ్ఛవం.

నిశ్చలం లేని వయస్సు, నిర్ణయంలేని మనస్సు. ఆ చిత్రాలకున్న వెనక గోడకును మధ్యనున్న చీకటి తన హృదయంలో వున్న వెలుగు.

ఆ ఇద్దరి ఆకారమూ తన కపురూపమయింది. ఆ చూపులు చిత్రవధచేస్తూ వుంటాయి. ఆ వెనక చరిత్ర వ్యథపెడుతూ వుంటుంది. అలా చూస్తూ

శ్రీ ద్వివేదుల సోమనాథశాస్త్రి

భరించలేడు; చూడకుండా వుండనూ లేడు. హృదయం రెండు ముక్కలయింది. ఒకటి ఒకామెది, రెండవది రెండవ ఆమెది. ఒకదానితో ఊపిరితీస్తే రెండవదానితో ఊపిరి వదుల్తాడు. వారిని ఇంక మరిచిపోవడానికి కాలం లేదు.

ఆ యింటి పరిసరాలు చూస్తే నేచాలు వారిద్దరూ జ్ఞాపకానికి వస్తారు. చక్కగా పెంచిన చామంతిమొక్క కెంపులా మెరిసే ఎర్రనిచీర, తన మంచంమీద ఆ రెండు పేర్లూ వున్న తలగడా, ఆమె ఒకసారి సర్దడంలో జారిపడిపోయిన పువ్వులకూజా, మోచేతులవరకూ ఉండే జాకెట్టూ చూసినపుడూ, ఎక్కడయినా పెళ్ళిళ్ళి పాయల పోవువాసన ఘాటుగా వేసినప్పుడూ మొదటి భార్య జ్ఞాపకానికి వస్తుంది.

ఆమె వ్రాసిన చాకలిపద్దుల పుస్తకం,— టేబిలు మీద అద్దం, ఆ వెనక గోడమీద కాటుకమరకలు చూస్తే రెండవభార్య జ్ఞాపకానికి వస్తుంది. ఆమె ఆ శేతవేళులో గోడమీద వ్రాసింది కాటుక కాదు-తన నుదుటమీద ఒంటరి బతుకు. తనకు భవిష్యత్తులో నిష్ప్రయోజనమయిన జీవితం. ఆమె అతని కళ్ళలో కాటుకవంటి చీకటి, అంతే నల్లటి అంధకారం వ్రాసి పోయింది. ఆమె సరిపాటుగా పాడిన పాటలు అప్పుడప్పుడు ఆపాతగాలలో వినిపిస్తూ వుంటాయి.

గాలికి తలుపులు మూసుకుపోతే తలంపుకి వస్తారు. వాళ్ళు సారికి తెప్పించుకున్న గ్లాసులలో మంచినీరు త్రాగితే తాను నీరయిపోతాడు. వాళ్ళు ఉపయోగించే ప్రతి వస్తువూ ప్రతినిముషం వాళ్ళను మరిచిపోనివ్వకుండా ప్రత్యక్షం చేస్తూంటాయి.

ఒక్కొక్కరాత్రి యిద్దరూ చెరొకప్రక్కా వున్నట్టు కలలో అనుకుంటాడు. త్రుళ్ళిపడి లేస్తాడు. దిక్కు వచ్చిపోయి ఎదురుగుండా పటాలవైపు చూసి బోరున ఏడ్చి, నిద్రరాక, ఓపికలేక, ఎక్కడికో పోయి ఎలాగో కాలాన్ని చంపుకుని తిరిగివస్తాడు.

కావలసినంత డబ్బు తెస్తాడు కాని— కావలసిన సుఖం, కోరుకున్న జీవితం లేదు.

భార్య చనిపోగానే, తిరిగి పిల్లనిచ్చి పెళ్ళిచేస్తామని ఆడపిల్లలు గలవాళ్ళు వచ్చేరు. కొందరిలో వ్యత్యాసం అట్టేలేకపోయినా ఒకసారి పరీక్షపోతే పోయినట్లే. మరో పెళ్ళి చేసుకునే వయస్సు వున్నా అప్పటో మళ్ళీ చేసుకోవాలని వుండదు. అయినా పైవాళ్ళు, బంధువులు, స్నేహితులు, తల్లిదండ్రులూ ఊరుకోరు. వద్దంటున్నా వంచి చేసారు. కొన్ని విషయాలబట్టి చూస్తే చేసుకొనవచ్చునుగాని దానివల్ల ఎన్ని యిబ్బందులు? ఎన్ని సంసారాలు? ఎన్ని బాధలు? ఎన్ని భేదాలు?


**KNOW YOUR FUTURE**

*You and Your Star.* Zodiacal Astrology combined with Numerology, by "Cheiro" Rs 9-8

*Everyday Astrology.* (Based on Indian and Western Systems), by V. A. K. Ayer (Illus.) Rs. 3-4.

*Oriental Mystic Book of Fortune Telling*, by Plutonius (With 71 illus.). Rs. 5-8.

*Numerology in a Nutshell*, by Rasajo. Rs. 3.

*Hast Samudrika Shastra.* (Science of Indian Palmistry) by K. C. Sen 82 illus.) Rs. 6-14.

*Secrets of Hand Reading.* (Western Palmistry), by Noel Jacquin (with 34 illus.). Rs 4.

*Scientific Racing* Up-to-date (How to win on the Race course), by H. Trevor, Rs 3.

TARAPOREVALA'S

*"Treasure House of Books"*

210, Dr. D Naoroji Road, Bombay-1.

ఇటువంటి పరిస్థితుల్లో తిరిగి పెళ్ళిచేసుకో వచ్చునా, కూడదా? అన్నది చిక్కుప్రశ్న. ఎటూ తేల్చ లేని విషయం. మొదటిపెళ్ళానికి పిల్లలున్నట్లయితే వారిని చూడ్డంకోసం చేసుకోక తప్పదు. ఆ తర్వాత వీ పెచ్చు తగ్గు వచ్చినా సవితి ప్రేమ చూపుతుందని భార్యనుకాని, పిల్లలనుగాని ఏమీ అనలేడు—ఋట్టీలు, మనస్పర్థలు, నరకం—మళ్ళీ పెళ్ళిచేసుకోవాలని లేక పోయినా మనిషికాబట్టి చేసుకోకుండా వుండలేడు. పిల్లలు లేనివాడయితే చేసుకోవచ్చును కాని దానికీ కొంత మితి వుంటుంది.

మూడుపెళ్ళివాడయితే తక్కువకట్నానికి వస్తాడని, ఒకదగ్గర స్థిరపడి వుంటాడని, అత్తవారితో అట్టే స్పర్థలు పెట్టుకోడనిన్నీ యిలాటివెన్నో సౌకర్యాలు వుంటాయన్న నమ్మకంతో ఎన్నోపెళ్ళికయినా, పిల్లలున్నా, లేకపోయినా, సిద్ధపడి వస్తూంటారు ఆడపిల్లలు గలవాళ్ళు.

రెండో భార్య పోయి కొన్ని నెలలయినా దాటకుండానే చంద్రానికూ డా కన్యాదానం చేస్తామని ఎంతోమంది వచ్చేరు. చంద్రం ఆ పరిస్థితుల్లో ఏవిధంగా వున్నాడో, ఎంత బాధపడుతున్నాడో పైవాళ్ళకు తెలియదు. ఇలా వచ్చినవారిని కొందరిని తల్లి కసిరి పొమ్మన్నాడు. కొందరితో తను తిరిగి పెళ్ళిచేసుకోనని చెప్పేశాడు. మరికొందరితో—'మీకు సిగ్గులేదా? మీ కూతుర్ని ఆడిగే చేస్తున్నారా? ఈ మూడో పెళ్ళి సంబంధంకోసం ఎందుకలా ఎగబడుతారు?' అనికూడా చికాకుతో అనేసేవాడు. కాని అప్పలూ, స్నేహితులూవెనకనుండి ఊరుకోవడంలేదు. ఎన్నోవిధాల చెబుతున్నారు.

"మళ్ళీ పెళ్ళిచేసుకుంటే తప్పులేదని, చిన్నతనం లోనే విధి బాగులేక యిలాగయితే ఏంచేస్తామని, జీవి తాంతమూ ఒక్కడూ బ్రతకడం అన్యక్తికిగాని, ఎవ రికీగాని మంచిదికాదని, పెద్దవాడయి, నలుగురి పిల్ల లను కని, వంశం నిలిపేబాధ్యత అతనిపై వుందని యింకా అతని లోటివారికి పెళ్ళిళ్ళుకాలేదని యీ వుద్ధ తంలో అత నిలావున్నా ఆ తర్వాత భార్యలేకుండా జీవిం చడం తరంకాదని" యిలాటి వెన్నో ముందు జరగబో యేవి చెప్పేరు.


ఇవన్నీ వినగా చంద్రం మనసులో మహాయుద్ధం ప్రారంభమయింది.—

—అవును; తను—భార్యాసహాయం లేందే మిగతా జీవితం గడుపగలడా? తన దురదృష్టం అలావుందిగాని తను గడిపిన జీవిత మనగా ఎంత? తను చవిమాసిన ఆనంద మనగా నెంత? తను అనుభవించిన సుఖ మనగా నెంత? ఇద్దరు భార్యలంతే హృదయంమీదనుంచి నడిచిపోయేరుగాని, తన సంతోషానికి, ఆనందానికి, జీవితానికి తృప్తి ఏదీ? తనేమీ ముసలివాడై పోలేదే చెప్పకపోతే పెళ్ళిఅయినవా డనికూడా ఎవ్వరూ అను కోరే!

చనిపోయినవారితో చనిపోయేధైర్యం మనకులేదు. వారితో సంబంధంలేకుండా బ్రతుకుతూ వారికోసం ప్రాకులాడడం ఏం లాభం, ప్రాకులాడమని వారు కోరేరా? వారికోసమని చెప్పుకొంటూ బాధపడటం ఎందుకు? కాబట్టి బ్రతికినంతకాలం వృధాగా జీవించి అనుభవించవలసిన దానిని వద్దని ఒంటెత్తు జీవితం— ఎందుకూ పనికిరాని బ్రతుకూ ఎందుకు బ్రతకాలి? ఏం ప్రయోజనం?

వారితోనే సుఖం అని అనుకుంటే—యీ జీవితం వారితోనే చాలించవలసింది. కాని అటువంటి త్యాగం అప్పుడు చెయ్యలేక స్వార్థంకోసం జీవించి యిప్పుడు పైకి వారికోసమే అనీ, వారినే నమ్మేననీ, వారే నా సర్వస్వం అనీ,వారితోనే నేనూ చనిపోయేననీ, జీవిస్తూ అ స మ ర్థ త ను చె ప్పు కో వ డం మంచిదా? ఒకామె పోయేక రెండో ఆమెను పెళ్ళాడాడా, లేదా? ఎందుకు? కేవలం స్వార్థానికి— అలా పెళ్ళాడకుండా వుంటే బ్రతకగలిగి వుండేవాడేనా? పెళ్ళాడినపిదప పెళ్ళిచేసుకోవడం అపచారమనే తోచింది! ఒక్కరినే నమ్ముకుంటే మొదటిభార్యతోనే తనూ జీవితం చాలించవలసిందిగాని ఎప్పుడయితే రెండవదానినికూడ నమ్మేడో అదిపోయేక మూడవదానిని నమ్మితేనేం?

ఒకరికోసం ఒకరు కాచుకుని వుండరు. అలాగయితే ఆ ఇద్దరూ ఎందుకు విడిచిపోతారు? యింక అతడి సుఖం అతడు చూసుకోనక చేసేదేమిటి? అందులో తప్పేముంది? అలాచేస్తే చనిపోయిన యిద్దరికీ జరిగే ద్రోహంగాని, అపరాధంగాని ఏముంది? తను పెళ్ళి తిరిగి చేసుకోనసంతమాత్రంలో వాంఛ చంపుకోగలడా? పసిపాపకు పాలుకావాలి, చిన్నవాళ్ళకు చదువు, ఆటలూ కావాలి. వృద్ధులకు విరామమూ—చావు కావాలి. వయ సునుబట్టి ఆయా అవసరాలుతీరడం ముఖ్యం. అలాగే వయసులో వున్నవాళ్ళకు వివాహంకావాలి. స్త్రీకి పురు



చంద్రం గదిలో అడుగుపెట్టడు

షని అవసరం పురుషునికి స్త్రీ అవసరం కావాలి. వాటినినిగ్రహించి వ్యతిరేకంగావెళ్ళడమన్నది సామాన్యం కాదు. అలా వెళ్ళవలసిన అవసరంకూడాలేదు. ఆయా కోర్కెలు ఆయావయస్సులలో కలగడం ప్రకృతిసిద్ధం. సహజం. అందులో మనిషితాలూకు తప్పేమీలేదు. వాంఛను సహజంగాసంచివట్టతిలో తీర్చుకోక చాపల్యం చేత కక్కుర్తిపడితే అసహజం, అనర్థం, తర్వాత ఎన్నో బాధలు పడవలసి వస్తుంది.

వయసువిూరిపోయి, శక్తి కోల్పోయి అసమర్థుడై కాటికి కాళ్ళు చాచుకొని— కేవలం, అధికారంకోసం, ఆస్తికోసం, అలవాటుకోసం, పై వాళ్ళకోసం, స్వార్థం కోసం, గొప్పకోసం, మరో ఉపయోగంకోసం, వయసుగల అమ్మాయిలను పెండ్లాడి వారిని పొందలేక, పొందవివ్వక, తను నిర్వర్తించవలసినది చేయలేక వారి జీవితాలను నాశనంచేస్తే అన్యాయం కాని— తనకేం? అయినదంతా మరిచిపోయి మళ్ళీ జీవితంలో మూడు పూవులూ ఆరు కాయలుగా ఆనందించి హాయిగా గ్రంతకాలంకేమళ్ళీపెళ్ళి చేసుకోవాలి. అంతకన్నా వేరే చేయగలిగిందిలేదు.

అని యిలా ఆలోచించుకుని తిరిగి వివాహం చేసుకోవడానికి చంద్రం సన్నాహపడ్డాడు.

ఒక దృష్టి తోచూస్తే చంద్రం అదృష్టం బాగుందని అనవచ్చు. స్వార్థబుద్ధి తో దేనికీ సంబంధం లేకుండా ఆలోచిస్తే —ఎప్పటికప్పుడు క్రొత్త ఆనందం అనుభవించే అవకాశం ఏదోవిధంగా లభిస్తూంది. కాని, ఆడవారికికూడా ఆ వాంఛ వుంటుంది. క్రొత్త, క్రొత్తనే కోరుతుంది. ... ఎలావుంటుందో? అన్న ఆతృతతోగల ఆనందం— క్రొత్తతో తెలియని ... అందుకోసం ... క్రొత్త క్రొత్త ప్రయత్నాలూ ఉభయులూ ... కన్య అయిన అమ్మాయికూడా ... క్రొత్తనే కోరుతుంది. అది సహజం. అయినా సిగ్గు, బిడియం, ... నిర్బంధం, మొహమాటం, భయం, ... ఆమె ఏమీ ... అడుగు చెప్పదు. ... అనుభవించి ... అంతేననుకుని ... టుంది. అనుభవంలో తేడా వుండకపోయినా 'అది' అంటూ వుండనే వుంటుంది. అందులో ... అనేది ఆ 'అది' ... రెండో పెళ్ళి వాళ్ళు ... వచ్చును. కాని ఆదేవరికీ ... అంత మంచివాని ... కోర్కెలను ... వుండవలసిందే. మగవాడేంచేసినా ... చేసే ఫలితం ఆమెలోనే ... అందరికి తెలిసిపోతుంది.

ఆ ... మాసంలోనే ఒక ... దానికి మూడో పెళ్ళి ... ఆమె తనతోనే వెంటనే వచ్చేసింది.

మూడోసారి క్రొత్తగా గదిలోకి వెళ్ళాడు—కాని ఆమెకు అంతా క్రొత్తే కదా? తలవంచుకొని అలాగే తలుపుదగ్గర నుంచుంది. ఎవ రామె? మొదటిభార్యా? రెండోభార్యా?... కాదు... మూడోభార్య!— కాని ఆ స్వభావం, ఆ వైఖరి, ప్రవర్తన, సిగ్గు – అంతా ఏమీ మార్పులేదు. మనుషుల్లో వేరుగాని వారి ప్రవర్తనలోనూ, స్వభావంలోనూ, ఆచారాల్లోనూ మార్పులేదు! ఆ సిగ్గు! ఆ మార్దవం, ఆ ముగ్ధత్వం, ఆఅందం— ఆ వణుకు, ఆ భయం, అంతా అందరూ ఒకటే— అది స్త్రీకి సహజగుణం. అది ఎక్కడయినా ఎప్పుడయినా ఒక్కలాగే వుంటుంది. ఆమెకా ఒంటరితనం క్రొత్త. తినబోతూ రుచిచూడడం క్రొత్త. అటువంటి సిగ్గు క్రొత్త. అటువంటి సందర్భం, సమయం క్రొత్త. మగవారు — క్రొత్త. ఆమె భావం క్రొత్తది. అనుభవం క్రొత్తది అన్నీ క్రొత్తవి. కాని తనకో! అనుభవించడం తెలుసు. అందులో క్రొత్త తనకు పాత, క్రొత్తను వెతుక్కుంటూ ముందుకలిగే ఆనందాన్ని ఎదురుచూస్తూ యిప్పుడు క్రొత్త గా అనుభవించలేదు.


మొదటిభార్య లిద్దరూ ఆమెలో కన్పించడం మొదలెట్టేరు. కాని తనకే వింతకలిగింది. యింకా మొదటి ఇద్దరిని యీమెతోగాని, యీమెను వారితోగాని పోల్చడమెందుకు? ఎందు కలా అనిపిస్తుంది?

మూడవభార్యతో సఖ్యం చేసుకున్నాడు. ఆమె ఎంత మంచిది అనుకున్నాడు. ఆమెతో ఎన్నడూ తను వెను మొదటిభార్యల ఊసు ఎత్తలేదు. ఒకసారి ఆమె అడిగితేనే అంతా చెప్పేడు. ఆమెకు చికాకు కలిగించే మాట ఎన్నడూ అనలేదు. ఎప్పుడయినా జ్వరానికి వస్తే తనే తలుచుకు విచారిస్తాడు. కాని పూర్వంలా అంత బాధ అనిపించలేదు. ప్రత్యక్షంగావున్న ఆనందం ముందర పరోక్షంలో జరిగింది మరిచిపోవడం కష్టం కాదు.

రోజులు వెళ్ళిపోతున్నాయి. ఉద్యోగంచేసి ఇంటి కొచ్చాక పలకరించేవాళ్ళు, మనసిచ్చి మాట్లాడేవాళ్ళు తన సుఖం కోరేవాళ్ళు, తను బాధపడితే తామూ పడేవాళ్ళు వున్నారు కాబట్టి చంద్రం మనిషి లోకంలో తిరిగి పడ్డాడు. అతనిలో చైతన్యం వచ్చినది. చురుగ్గా ఉన్నాడు. అతనూ అతని భార్యా ఎక్కడికి కలిసి వెళ్ళినా క్రొత్త దంపతుల్లాగే వున్నారుగాని, యీడూ జోడూగానే వున్నారు గాని తేడా ఎవరికీ తోచలేదు. వారి స్వభావాల్లో కూడా భేదాలు లేవు. ఆమె ఎన్నడూ ఏ విషయంలోనూ కించిత్తూ శంక కలిగించలేదు. ఆమె కే నిధనుయిన లోపమూ కనిపించలేదు.

ఆమె కాపరానికి వచ్చిన రెండు మూడు నెలలోనే ఆమెలో మార్పు వచ్చింది. ఆమెలో ఏదో క్రొత్తదనం పొడసూపింది. ఆమె ఎంతో సిగ్గుపడి పోయింది. ఆమెకు పనిలో బద్ధకం, ఆయాసం, నిద్ర ఎక్కువయింది. చిరుతిళ్ళు తినడం లావయింది. తను చాలా ఆనందించేడు. అతని మూడురోజుల వంటబాధ తప్పిపోయింది.

ఏదోనెలను పుట్టింటివారు ఆమెను తీసుకువెళ్ళారు. ఆ తర్వాత రోజులు, ఆమె, ఆమె ఆరోగ్యం, పుట్టి



పోయే పిల్లలిలా తలంపుల్లో అతనికి సుఖంగా గడిచిపోయాయి.

ఉత్తరం రాగానే ఆత్రుతతో బయలుదేరి వెళ్ళాడు. ఇంటో ఎక్కడా గట్టిగా మాటలు లేవు. భార్య పడుకొని వుంది. అత్తగారూవాళ్ళూ పెరట్లో ఎక్కడో వున్నట్లున్నారు. మెల్లగా వెళ్ళాడు. అతనిని చూసి ఆమె బరువయిన కంటి రెప్పల్ని కొంచెం మీది కెత్తుతూ చిన్న నవ్వు నవ్వి కొంచెం జరిగింది.

చంద్రం పక్కలో కూర్చున్నాడు. ఆమె బాధపడుతున్న ట్లనిపించి తల నిమురుతూ అడగా లనుకునే ప్పటికి ఆ బాధను కనబడనివ్వకుండా అణుచుకుంటూ 'మీ రలా తిరిగి వచ్చేరూ ఇక్కడెందుకు? యిలా ఒచ్చాడు' అని అంది—చేతికున్న గాజులు గల గల లాడెయి. ఆ శబ్దం విని చంద్రం వణికిపోయేడు.

"ఏమీ! నే మండుటెండమా, ... ఒంట్లో ఎలా వుంది?" అని అడిగాడు.

"అదేమిటో భయమేస్తోంది!" అని కంట నీరు పెట్టుకున్నది. రెండు చేతులతోనూ ముఖం కప్పుకొని చంద్రంవైపు చూడలేకపోయింది.

చంద్రం, ఆమెను ఓదార్చేడు. ఇంతలో మంత్రసానిని వెంటబెట్టుకొని మామగారు రాగా బయటికి వచ్చేశాడు. పరధ్యానంగా వున్నాడు. తనకు తెలియని ఆవేదన, ఆత్రుత, భయం, అతణ్ణి వశం చేసుకుంటు న్నాయి. తన సర్వావయవాలూ ప్రతి క్షణం గదివైపు తిరుగుతున్నాయి.

చంటి పిల్లాడి ఏడ్పుకోసం యివతల చంద్రం, యింకా కొందరూ కాసు క్కూర్చున్నారు.

ఇంతలో గదిలో కోటి గొంతుకలు గొల్లుమన్నాయి. గది గొల్లుమంది. గోడలు గొంతెత్తి ఏడ్చాయి. తలుపులు ఏడ్చేయి, ప్రతి వస్తువు బావురుమంది. ఇల్లంతా గొల్లు మంది. మనుష్యుల ప్రాణాలు ఏడ్చేయి. చిన్నపిల్ల ఏడుపే లేదు.—ఇవతల అందరూ గుండెలు బాదుకున్నారు. చంద్రం కొయ్యబారి పోయాడు. చంద్రంభార్య మంచంమీద కొయ్య అయింది.

కష్టం అనుభవించింది కాని ఉపశాంతి నిచ్చే బిడ్డను కంటితో కూడా చూడలేదు. నిశ్చలంగా, విశ్రాంతగా, శాంతంగా మంచంమీద పడివుంది. ఆమె మాతృ హృదయం పసిపిల్లడివైపు ప్రాలలేదు. ఆమె చల్లని చేతులు పసిపాపను తాకి తీసుకోలేదు. ఆమె రొమ్ములనుండి అమృతం పొంగి బయటకు రాలేదు. ఆమె ఒక కంటితో పిల్లను, మరో కంటితో చంద్రాన్ని చూచి ఆనందించ లేదు.

చంద్రం చెప్పలేని స్థితిలో వున్నాడు. భార్య దగ్గరికి పోయి గుండె చీల్చుకున్నాడు. ఆమె మంచానికి తల బాదుకున్నాడు. అక్కడ ఓదార్చేవా రెవరూ లేరు. ఆ దుఃఖం ఓదారిస్తే పోదు. ఏడవాలి— శరీరాల్లో ప్రాణజలం యింకి పోయేవరకూ ఏడవాలి!

ప్రేమించలేని తల్లినుండి పిల్లను వేరు చేశారు— అంతే—ఆ పిల్ల సంగతి ఎవరి క్కావాలి! అయినా పెరి. కాని— ఆ పిల్ల కళ్ళు విప్పేక కావలసిన ప్రేమ లభించలేదు. బ్రతకడానికి కావలసిన భాగ్యం కలుగలేదు. తన శరీరాన్ని పెంచే తల్లి చేతులు లేవు. ఆశీర్వదించే చేతులు తల నిమురలేదు, ఆదరించే ఆధారం ప్రక్కన లేదు. జీవించే వాతావరణం చుట్టుప్రక్కల లేదు. మంచానికి ఎటు ప్రక్క చూసినా శూన్యం — శూన్యంలో జీవి బ్రతకలేదు. కొన్ని గంటలుండి తల్లిని వెదుక్కొంటూ, ఆమె దయకోసం ప్రాకులాడుతూ ఆమె ఒడిలోకి పోయింది. పిల్లను తల్లికి అంకితం చేశారు.

చంద్రానికి యిది క్రొత్త కాదు. పూర్వంలాగే మూడోసారి మూడో జీవితాన్ని కాష్టానికి తీసుకు వచ్చాడు. మూడు జీవితాలు తన చేతుల్లో కాలం చాలించేయి.

"అయ్యో! తనెందు కింకా బ్రతికాలి? బ్రతకక ఏం చేయడం? ముగ్గురి పూర్తి జీవితాల్ని తనకోసం బలిచేసేడు. ఆంచేత వారందరి జీవితాలూ కలిపి మూడువందల ఏళ్ళు తను బ్రతకాలి! యీ పాపానికి ప్రాయశ్చిత్తం అన్నాళ్ళూ అనుభవించాలి. తన బ్రతుకు కాలింది.! ఎవరికి ఉపకారం? భార్యలతో సహా వారి వారి తల్లిదండ్రులకు, అందరికీ, ఎంతమందికి క్షోభ కలిగించాడు? ఎంతమంది తనను తలుచుకొని ఏడుస్తున్నారు? ఎంత ఘోష తనపైనుండి నోరు పెడుతూంది. అవును! వారి చావులకు తనే కారణమేమో? తనను పెళ్ళాడకపోతే వారందరూ హాయిగా పూర్తిగా బ్రతుకుదురేమో? తన జాతకం, తన వ్రాత అటువంటిది. తనను పొందిన అందరూ అలా అవుతూ వుంటే ఆ తప్పు తనది కాక మరెవరిది? తను రాక్షసుడు. బహిరంగ చిహ్నాలు లేకపోయినా ముగ్గురిని చల్లార్చిన తను హంతకుడు. తనకు శిక్ష లేదు. కారణాలు లేవు కాబట్టి యీ లోకంలో శిక్ష తనకె లేదు. శిక్ష లేకపోతే పశ్చాత్తాపం లేదు. పశ్చాత్తాపం లేకపోతే పాపం పోదు. తను కలకాలం యిలాగే బ్రతుకుతాడు— పుణ్యాత్ముల చావుల్నిచూస్తూ యీర్ష్యతో యిలాగే బ్రతుకుతాడు."

ఇలా ఆలోచిస్తూనే కర్మ జరిపిస్తున్నాడు. ఆఖరికి ఆమెను కూడా తగలెట్టాడు. ఏముంది? ప్రతి జీవితానికి విధి ఏమిటి? బ్రతికున్నన్నాళ్ళూ సుఖం ఒకరి కివ్వడం, తను పుచ్చుకోవడం — తృప్తిపడి జీవితం చాలించడం. అంతే, అలాగే యీమె కూడా వచ్చింది, తన కార్యం తను నిర్వహించింది. అంతలోనే సంతుష్టి పొంది వెళ్ళిపోయింది. ఇంక తన శరీరంలో ఏ భాగం లోనూ ఏ కోశానా మరి ఏ కోరికా లేనట్లు మిగల కుండా బుగ్గి అయిపోయింది.

అందరికి కూడా ఎక్కడో అక్కడికి తృప్తి అన్నది వుంటుంది. అది పొందిన తర్వాత మరి వాంఛించరు. హాయిగా ఆనందంలో లీనం అయిపోతారు—కాని తనకు అదిలేదు. తనకు తృప్తి లేదు. ఒక ఆశలేదు. అంతం లేదు. తను ఆనందించి ఆనందంలో అంతాన్ని చూసి తృప్తిచెంది హాయిగా వుండ లేదు. తనకు ఎన్నో ఆనందాలు, అందాలూ కావాలి. దానికి ఒక లక్ష్యం లేదు. అందుచేతే తనకు ఏ అందమూ, ఏ ఆనందమూ, ఏ వస్తువూ, పూర్తి సుఖాన్ని యివ్వలేదు. తన బ్రతుక్కు కట్టుబాటు లేదు. సహజత్వం లేదు. ప్రయోజనం లేదు. ఒక క్రమం లేదు.

ఆమెతో పడి ఆ మంటలోనైనా చస్తేనో? అబ్బా! భయం. చావుమీద కోపం, ప్రాణం మీద తీపి! — కాదు — తను చస్తే ఆ పాపానికి ప్రాయశ్చిత్తం ఎవ డనుభవిస్తాడు. తనను దుఃఖించమనే పుట్టించేడు? లోకంలో దుఃఖం అంతా తనే అనుభవిస్తాడు.

ఒక్కొక్క యిల్లు ఒక్కొకరికి అచ్చిరాదు. కొన్ని కొన్ని వస్తువులు కొందరికి అచ్చిరావు. ఒక్కొక్క ముహూర్తం ఒక్కొక్కరికి అచ్చిరాదు. ఒక్కొక్కరు పుడితే ఒక్కొక్కరికి అచ్చిరాదు. అలాగే చంద్రానికి వివాహం అచ్చిరాదు. అతనికి పెళ్ళాలు అచ్చిరారు.

మొదటి యిద్దరు భార్యలూ హృదయంలో రెండు భాగాలు ఆక్రమించుకుంటే యీమె హృదయమంతా ఆక్రమించుకుంది.

చంద్రం ఒక్కసారిగా పూర్తిగా మారిపోయేడు. అన్ని విషయాలు మరిచిపోయి ఒంటరిగా బ్రతుకుదా మనుకున్నాడు. మరి పెళ్ళి ఊసు ఎత్త దలచుకోలేదు. అతనికి పెళ్ళి అంటే చావంత భయం పుట్టింది. తను చేసే చేష్టలమీదే చైతన్యం లేదు. ఏ నిమిషానికి ఎలా మారుతాడో తనే ఊహించలేడు. ఆ భార్యల్ని జ్ఞాపకం చేసే ప్రతి వస్తువూ అమ్మేసేడు. పటాలన్నీ పెట్టె అడుగుల్లో దాచేసేడు. తన గదిలో చిన్న చాప, కొద్దిగా అత్యవసరమయిన సామాన్లు వుంచుకున్నాడు. కాని శరీరంలో నరనరాల్లోనూ వున్న ఆ ముగ్గురినీ ఎక్కడ తీసి పారవేయగలడు. ఎంత ప్రయత్నించినా వాళ్ళు జ్ఞాపకానికి వస్తారు. తలచుకొని అంతులేని బాధను అనుభవించ వలసిందే. వివాహంమీద పూర్తి అసహ్యం పుట్టింది. మరో మనిషికి ఇవలో చోటు లేదు. తను యింక భరించలేడు. పెళ్ళి అన్న వూసు ఎత్తితే చాలు అతనికి, కోపం, ఈర్ష్య, దుఃఖం, భయం ఏహ్యాభావం—అన్నీ పుట్టుకొచ్చేయి.

కాని బంధువు లీ మనస్తత్వాన్ని గ్రహించ లేదు. వారు మళ్ళీ పెళ్ళి ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. కాని పూర్వానికి యిప్పటి లోకం తాలూకు అభిప్రాయం చాలా మారి పోయింది. చంద్రానికి పిల్లనివ్వడానికి అందరూ విముఖత చూపించేరు. అందరికీ భయం, ఒక అపనమ్మకం కలిగింది. చంద్రాన్ని పెళ్ళాడితే ఎవరయినా చచ్చిపోతా రనే అనుమానం అందరికీ కుదిరింది. ఎవరూ పిల్ల నిస్తామని ముందుకు రాలేదు. చంద్రం జాతకం మంచిది కాదని, అతనికి వివాహం అచ్చిరాదని, అతనిని పెళ్ళాడిన వాళ్ళందరూ చస్తారని ఒక అపనమ్మకం, అపనింద అంతటా అల్లుకుంది.

అందరూ సంబంధాల కోసం వెతికి వెతికి విసుగెత్తి ఊరుకున్నారు. వీళ్ళంత గింజాకున్నారు గాని చంద్రానికి ఆ తలంపే లేదు. ఆ సంగతిని విని సంతోషించేడు, మరో హత్య తప్పిం దనుకున్నాడు.

చంద్రం ఆలోచిస్తూ పడుకున్నాడు. అవతల గాలి దిమ్మరిం చేస్తోంది. మబ్బులు కొట్టుకొంటూ వస్తున్నాయి. ఇలా వుండగా పనిమనిషి వచ్చి ఏదో అడగబోయి నుంచుంది. ఆమె యెప్పుడూ పనిచేసుకు పోవడమే గాని ఇలా ఒక్కతే నుంచో లేదు. త నెప్పుడూ ఆమెను దగ్గరగా పరీక్షించలేదు. వచ్చేది పనిచేసి పోయేది. అంతే, ఆమె వయసులోనే వున్నా ఎన్నడూ

(మిగతా ౬వ పేజీలో)

## ★ కాటుక మరకలు ★

⊙★⊙

(8 వ పేజీ తరువాయి)

తన దృష్టి కూడా అటువైపు పోలేదు. మొదట ఎందుకు చూస్తోందో అని పరధ్యానంతో ఊరుకున్నాడు. కాని ఆమె అలాగే నిలుచుని వుండడం చూసి, లేచి ఎందు కని అడిగాడు.

అయిదు రూపాయలు కావాలని ఆమె అడిగింది. ఇలా ఎన్నడూ మధ్యలో ఆమె అడగలేదు. కారణం అతనికి అనవసరం. అడక్కుండానే తీసి యివ్వాలను కున్నాడు. ఇచ్చాడు సాదరంగా చూస్తూ.

బహుశా ఆమె మొహంలో, ఆమె వైఖరిలో ఏ భావం తనకు తోచిందో ఏమో! తెలీదు! మొత్తంమీద ఆమెతో ఎడతెగని చెలిమి కలిగింది.

ఇలా కొన్నాళ్ళు జరిగింది. పిదప ఆ పనిమనిషి తనతో తన తోటివాళ్ళను కొంతమందిని యింటికి చేర్చడం మొదలెట్టింది. రాను రాను రాకపోకలు కొం దరి కళ్ళ పడ్డాయి. ఎక్కడలేని పుకార్లూ బయలు దేరాయి. 'ఆ వీధిలో సంసారుల మధ్య యిటువంటి అఘాయిత్యపు పనులు జరగకూడదని, వెంటనే ఎక్కడి కయినా పోయి అక్కడ ఎలా ఏడ్చినా అభ్యంతరం లేద'ని అందరూకలిసి చెప్పేశారు. ఇతను వేరే జవాబు చెప్ప లేదు. తక్షణం కాళీచేసి వెళ్ళిపోయాడు.

ఒకప్పుడు మంచిగా వున్న చంద్రం యిప్పు డందరికీ చెడ్డవా డయినాడు. కావలసినన్ని అనుకుంటారు. అతడు యిప్పుడు ధూర్తుడు. పోకిరి, మంచి మనిషి కాడు. అందరి ఆడవాళ్ళనూ అదోలా చూస్తాడట. అసలు అతన్ని చూస్తే ఆడవా ళ్ళందరూ ఆమడ దూరంనించి చిట్లించుకొని పోతారు. చంద్రానికి యివేమీ అవసరం లేదు.

ఏమిటి దని అడిగితే — "మనిషి జీవితం — ఏదీ లేకపోయినా జీవించలేడు" అని అంటాడు.

అవును అతను వుత్త మనిషి. అతనికి వాంఛ కోరిక ఆశ మొదలైన వన్నీ వున్నాయి. అవి అతనికి సవ్యంగా నెరవేరే అవకాశం లేదు. అలా కలిగినంత కాలం అందరూ వుత్తములే—మరో దృష్టికి గాని, మరోదానికి గాని అవసరం వుండదు. ఇవన్నీ మంచిగానో, చెడ్డగానో ఏదో విధంగా అనుభవిస్తూన్న తన తోటి మనుష్యులే — తనూ ఆ విధంగానే బ్రతుకుతూంటే తప్పుగా జీవిస్తున్నాడని, దుష్టుడని, మంచివాడు కాదని అంటున్నారు.

అసలు ప్రపంచంలో మంచి అంటే ఏమిటి? చెడ్డ అంటే ఏమిటి? ఎలా చేస్తే మంచివాడు, ఎలా చేస్తే చెడ్డవాడు. నిజమయిన మంచితనానికీ, చెడ్డతనానికీ కొన్ని మార్గాలూ లేక అందరి దృష్టిలోనూ, మంచి అనిపించుకుందుకు గాని,చెడ్డ అనుపించుకుందుకు గాని మరికొన్ని మార్గాలూ వున్నాయా అన్పిస్తుం దతనికి.

వేదాంతాలేవీ తనకుతెలియవు.తెలిసిందల్లా ఆ వేళకు ఆ మనసుకు ఏం తోస్తే అది చెయ్యడమే. అందులో మంచి చెడ్డలు తనవి, దానిలో బాగోగులు తనకే. అనుభ వానుభవాలు తనవి, ఒకరి కెందుకు? తనేం చెయ్యగలడు వేదాంతులూ, యోగులూ చెప్పే నిగ్రహము తనకు లేదు. అసలు తెలిసికొనే స్థితిలో లేడు. ★

## ★ రాజుగారి వజ్రం ★

(48 వ పేజీ తరువాయి)

పాటు అధర్మానికి కొద్దిగా కూడా జంకని గుణం ఉగ్గుతో పెట్టిన విద్య. అతని కీ మతాధికారి రహస్యం తెలి సింది. అతనేం చెయ్యాలి?—అన్న దు గాని, పోలీసులకు గాని తెలియ వర్చాలి. కానీ అలాంటిదేం జరగ లేదు. ఇతనిపై గూడా ఆ పిశాచి తన ప్రభావం చూపా లనుకొంది. ఆ వజ్రం తన కే చెందా లనుకొన్నా డతడు. ముందుచే తా మతాధికారిని సంహరించి తన క్కావలసిన వజ్రాన్ని పొందాడు. చివర కొక అకస్మా త్సంఘటనవల్ల ఆ సంఘటన వివ రాలు మన కిప్పు డనవసరం. ఆ వజ్ర మతని సంరక్షణలోంచి తప్పిపోయి మరొకని కంకితమైంది. అతడు దాని సంగతామూలాగ్రం తెలుసుకొని భయపడి, దా న్నొక్క గొప్ప స్థానంలో వున్న వ్యక్తి స్వాధీనం చేశాడు. అ దిప్పటికీ అతనివద్దే వుంది."

"ఆ మొదటి అధికారి పేరు థామస్ వాన్స్ట్రెలర్" చెప్పుకు పోతు న్నాడు యువరాజు. ఆ వజ్రం పేరు "రాజుగారి వజ్రం" — గబుక్కున అతని చేయి విప్పి — "అ దిప్పుడు నీ ఎదురుగుండా వుంది చూడు!"

ఆఫీసర్ పొలికేకతో వెనక్కు గెంతాడు.

"ఇంతవరకూ దీని దుష్పవర్త నాన్ని గురించి మాట్లాడాను" చెప్ప సాగాడు ఫ్లోరిజెల్. "స్మృతి అనే క్రిమ్ములతో అల్లిబిల్లిగా దోగాడు కొంటూ వెళ్ళున్న నిప్పులపోగ్, ప్రకాశవంతమైన ఈ స్ఫటికం నాకు చాలా అసహ్యాన్ని కల్గిస్తోంది. దీని వల్ల అమాయకపు హృదయాల చిక్కని రక్తం అంతులేకుండా పారింది. నేను దీని జీవితంలో ఏ నూరోవంతు కథో చెప్పివుంటాను. అంతకు ముందేం జరిగిందో? ఎన్ని హత్యలు, ఎన్ని ద్రోహాలను పురి కొల్పిందో? — ఈ తలంపొచ్చి వూహించబోతే ఒళ్లు జలదరిస్తుంది. సంవత్సరాలు సంవత్సరాలుగా నరక కూపానికి తన చేతనైనంత సేవ చేసింది. అబ్బ! ఏమి రక్తం! దీనివల్ల జరిగిన అవమానాలు చాలు. చని పోయిన ప్రాణులూ, విడిపోయిన స్నేహితులూ యిక చాలు; దీనివల్ల సంభవించిన అరిష్టాలకు అంతం రానీ; ఈ అంటురోగ మిప్పుడైనా నశించి, శ్రావ్యమైన సంగీతంగా మారనీ: ఈ వజ్రం విషయంలో నే నేమైనా తప్పుచేస్తే దైవం నన్ను క్షమించుగాక! కానీ ఈ రాత్రితో దీని ప్రభుత్వం అంతంకావాలి."

ఇలాగంటూ యువరాజు తన వ్రేలితో మీటాడు. అంతే! వెంటనే ఆ వజ్రం అర్ధచంద్రాకారంలో తళతళ ప్రకాశిస్తూ, నదిలోని నీటిని పైకి చెదరగొడ్తూ, ఆ ప్రవాహంలో శాశ్వతంగా మునిగిపోయింది. ★

Edited, Printed and Published by
NARLA VENKATESWAR RAO
at the "Indian Express" Press,
Old Madras Club Compound
"Clubhouse," Mount Road, Madras.